TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana



**విలేకరులు కావలెను**

తెలంగాణ వాణి

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్న ప్రచురితమవుతున్న ప్రముఖ దినపత్రిక తెలంగాణవాణి ప్రజల, పాఠకుల మన్ననలు పొందింది.

1, ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంఛార్జీలు
2, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
3, నియోజకవర్గ ఇంఛార్జీలు
4, మండల రిపోర్టర్లు

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును

సంప్రదించాల్సిన నంబర్లు

9441558369, 9182328292, 9912758107



సంపుటి: 15 సంచిక:171 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ,హైదరాబాద్ సోమవారం 11-08-2025 పేజీలు :8 వెల,రూ : 2.00


# 9955 బిఈడీ సీట్లు భర్తీ



హైదరాబాద్, తెలంగాణవాణి

ల్లరాష్ట్రంలో బ్యాచ్‌లర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బి.ఇడి) సీట్ల భర్తీకి నిర్వహించిన మొదటి విడత టిజి ఎడ్‌సెట్ కౌన్సెలింగ్‌లో 9,955 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. బి.ఇడి సీట్లు పొందిన వారిలో 2,154 మంది అమ్మాయిలు ఉండగా, 7,801 మంది అబ్బాయిలు ఉన్నారు. ఈ మేరకు ఆదివారం టిజి సెట్స్ కన్వీనర్ పాండురంగారెడ్డి సీట్ల కేటాయింపు వివరాలు వెల్లడించారు. తొలి దశ కౌన్సెలింగ్‌లో మొత్తం 14,295 బి.ఇడి సీట్లు అందుబాటులో ఉండగా, 17,151 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. అందులో 9,955 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. ఈసారి ఇడబ్ల్యూఎస్ కోటాలో 189 మంది విద్యార్థులు సీట్లు పొందారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 14 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలని కన్వీనర్ తెలిపారు. రిపోర్టింగ్ సమయంలోనే ఆయా కాలేజీల్లో విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## పెద్దపల్లిలో కానిస్టేబుల్ ఆత్మహత్య

పెద్దపల్లి, తెలంగాణవాణి



పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దపల్లి జిల్లాలో జరిగింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డిసిపి కార్యాలయంలో అనిల్ అనే కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నాడు. అనిల్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కరీంనగర్ జిల్లాకు చెందిన వ్యక్తి. ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియవలసి ఉంది.



# బొగత జలపాతం

## పర్యాటకుల సందడి

ములుగు , తెలంగాణవాణి

ములుగు జిల్లాలోని వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొత్త కళను సంతరించుకుంది. 'తెలంగాణ మినీ నయాగరా'గా పేరుగాంచిన ఈ జలపాతం దట్టమైన అడవుల మధ్య కొండకోనల నుంచి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న జలధారాలతో పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ జలకళను చూసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జలపాతం వద్ద ఉన్న ఈత కొలనులో పర్యాటకులు చిన్న పెద్ద తేడా లేకుండా జలకాలాడుతూ బోగత అందాలను తమ కెమెరాలు బంధిస్తూ ఫోటోలు దిగుతూ ఆనందంగా గడిపారు. అటవీ అధికారులు జలపాతం వద్ద పర్యాటకులు నూతన ప్రాంతానికి వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నారు.

# త్వరలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ప్రధాని

బెంగళూరు: తెలంగాణ వాణి

ఆపరేషన్ సింధూర్ తర్వాత తొలిసారి బెంగళూరుకు వచ్చాను అని ప్రధాని నరేంద్ర మోదీ (%ాావీ వీశీసఱ%) అన్నారు. బెంగళూరులో ఆయన మూడు వందేభారత్ రైళ్లు, మెట్రో ఎల్లో మార్గాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ విజయంలో బెంగళూరు కూడా భాగస్వామి అని తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాలు మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టామని అన్నారు. మౌలిక సౌకర్యాల కల్పనలో బెంగళూరు రోల్‌మోడల్‌గా నిలిచిందని కొనియాడారు. ప్రపంచంలో భారత్ మూడో అతి పెద్ద మెట్రో నెట్‌వర్క్ కలిగి ఉందని తెలిపారు.భారత్ వేగవంతమైన అభివృద్ధిని నమోదు చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. 2014లో భారత్‌లో కేవలం 74 విమానాశ్రయాలే ఉన్నాయని.. ప్రస్తుతం ఆ సంఖ్య 160కి చేరిందని తెలిపారు. ఆరోగ్యం విద్యా రంగాల్లో కీలక మార్పులు తీసుకువచ్చామని.. త్వరలో భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు.



# సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్- -కేసీఆర్ ప్రభుత్వం నిరుపేదల సొంత ఇంటి కలను వమ్ము చేసింది-




2లో


# బిజెపి తీర్థం తీసుకున్న గువ్వల

హైదరాబాద్, తెలంగాణవాణి



రానున్న రోజుల్లో వివిధ పార్టీల నుంచి తమ పార్టీలోకి అనేక మంది నాయకులు పెద్ద ఎత్తున రానున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు ఆదివారం బిజెపిలో చేరారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి గువ్వల తన అను చరులతో వచ్చారు. పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు గువ్వల మెడలో పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు ప్రసంగిస్తూ అవుటర్ రింగ్ రోడ్డు వద్ద గ్రేటర్‌కు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ స్వాగత ద్వారం నిర్మించాలని అధికారులను ఆదేశించడాన్ని ప్రస్తావిస్తూ బిజెపిలోకి గేట్ వే ఆఫ్ తెలంగాణగా మారుతుందన్నారు. ఇప్పుడు బాలరాజు చేరినట్లే ఇంకా వివిధ పార్టీల నుంచి అనేక మంది నాయకులు రాబోతున్నారని ఆయన తెలిపారు.

మేధావులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, మహిళలు, నిరుద్యోగులు బిజెపిలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తాను పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 16 జిల్లాల్లో 3500 కిలో మీటర్ల వరకూ పర్యటించానని అన్నారు. ఈ సందర్భంగా వేలాది మంది కార్యకర్తలను కలుసుకున్నానని, దారి పొడుగునా ప్రజలు తమ సమస్యల గురించి చెప్పారని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించి ఓట్లు వేసి గెలిపిస్తే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలన చూశారు కాబట్టి ఒక దఫా బిజెపికి అధికారం ఇచ్చి చూడండి అని ఆయన కోరారు.ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ అంటూ కొత్త రాగం అందుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాంచందర్ రావు విమర్శించారు.

# బాలింతను భుజాలపై మోసుకెళ్లిన

## అంబులెన్స్ సిబ్బంది



నాగల్‌గిద్ద, తెలంగాణవాణి

ఎళ్లు గడిచిన తప్పని కాలి నడక ప్రయాణం.. కాలి నడకకు వెళ్లేందుకు గగణంగా మారుమూల తండాల్లో జీవనం కొనసాగిస్తున్నారు. 75ఏళ్ల స్వాతంత్రంలో అభివృద్ధి మట్టి రహదారినేనని చెప్పవచ్చు. దేశంలో తెలంగాణ రాష్టం అభివృద్ధిలోనెంబర్ వన్ గా ఉందని గొప్పలు చెప్పుకుంటున్నా అంబులెన్స్ వెళ్లని దుస్థితి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం శాంతినగర్ తండా పరిధిలోని మున్యా నాయక్ తండాకు రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారు. రోడ్డు లేని తండా.. ఆపై వర్షం.. బాలింతను అంబులెన్స్ వరకు వీపుపై ఈఎంటి మోసిన దీనస్థితి ఇది. మున్యానాయక్ తండాకు చెందిన కౌశిబాయి ప్రసవానికి ఆదివారం 108కు కాల్ చేయగా అంబులెన్స్ వచ్చింది.కాని సదరు గర్భిణి తండాకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ ఆగిపోయింది. దీంతో 108 అంబులెన్స్ ఈఎంటి సంగిశెట్టి గర్భిణి ఇంటి వద్దకు వెళ్లే సరికి ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. బాలింతను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరంలో అంబులెన్స్ వద్దకు ఈఎంటీ తన వీపుపై మోసుకెళ్లాడు. కాగా ఈవిషయం నియోజకవర్గంతోపాటు పలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో పలువురు మనస్సులను కలిచివేసింది. కాగా సంగిశెట్టి తన విధులను నిర్వహిస్తున్న తీరుతోపాటు మావనత దృక్పథంలో తన భూజాలపై మోసుకెళ్లడంపై పలువురు అభినందించారు. ఇప్పటికైనా మున్యానాయక్ తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

# సిద్దిపేటలో అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ



సిద్దిపేట, తెలంగాణవాణి

రైతాంగం అంశాలపై కేంద్రం మొండిగా వ్యవహరిస్తోంది, వ్యవసాయరంగానికి సంబంధించిన సమస్యలపై విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆదివారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో ఫామాయిల్ పంటల దిగుబడి గణనీయంగా ఉన్నందున కొన్ని చోట్ల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల సిఎంకు వివరించారు. అశ్వరావుపేట, సిద్దిపేట జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటుకు వీలుగా ఏదో ఒక చోట ప్రారంభోత్సవానికి రావాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దాంతో పద్రాగస్టు త్వరాత సిద్దిపేట జిల్లాలో ఏర్పాటుచేసే కార్యక్రమానికి హాజరవుతానని ముఖ్యమంత్రి తుమ్మలకు స్పష్టత ఇచ్చారు. అదేవిధంగా మిగతా అంశాలపై త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

## సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుకు

# ప్రభుత్వం కృషి చేస్తుంది

**-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్-**

**-కేసీఆర్ ప్రభుత్వం నిరుపేదల సొంత ఇంటి కలను వమ్ము చేసింది-**



– మందమర్రి టౌన్ ఆగస్టు 10
( తెలంగాణ వాణి విలేకరి)

సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని, కొత్త గనుల టెండర్ లలో సింగరేణి సంస్థ పాల్గొనేలా సి ఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు ఏర్పాటు చేస్తున్నారని, స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి పేర్కొన్నారు. మందమర్రి బి1 ఆఫీస్ లో చెన్నూరు నియోజక వర్గ అధికారులతో ప్రభుత్వ సంక్షేమపథకాలు,అభివృద్ధి పథకాల పురోగతి పై ఆదివారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రోడ్లు, డ్రైనేజీలు పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పై పంచాయతీ రాజ్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన వెంటనే 10 వేల టీచర్స్ పోస్టులు భర్తీచేశామని,రాష్టం లో 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో తీసుకువచ్చామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు ,కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాగుందని, ఈ ఆకాడమిక్ ఇయర్లో 70 శాతం అడ్మిషన్లు పెరిగిందని అన్నారు.బీహార్ లో ఒక్కొక్క నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు నమోదు అయ్యాయని దీనిపై రాహుల్ గాంధీ మీడియా ముందు ప్రవేశపెట్టారని, ఎలక్షన్ కు సంబంధించిన ఓటర్ జాబితాను ఇవ్వమని ఎలక్షన్ కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే ఎలక్షన్ కమిషన్ డేటా డిలీట్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.తెలంగాణ ప్రజల సొంతింటి కలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు.చెన్నూరులో 3,800 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని,నియోజక వర్గ ప్రజలకు తాగు నీటి కష్టాలను తీర్చేందుకు 100 కోట్లతో అమృత్ స్కీమ్ పనులు కొనసాగుతున్నాయని అన్నారు.చెన్నూరు నియోజక వర్గంలో ఇసుక మాఫియా,భూదందాలకు చెక్ పెట్టామని,లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమీషన్ లకే పరిమితమైంది. కానీ అవే లక్ష కోట్లతో తెలంగాణ లోని నిరు పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చేవని అన్నారు.కేవలం కమిషన్ల కోసమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టిందని, దేశంలో ఎన్నికల సరళినీ ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతి లో కొనసాగించాలని ఎన్నిల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే బిజెపి తప్పు పడుతుందని అన్నారు.ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా బ్యాలెట్ పద్ధతిని ప్రవేశ పెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నా యని అన్నారు.నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని రాబోయే రోజులలో ప్రజల అకాంక్షలకు అనుగుణంగా నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు 1 లక్ష 52 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



**కృష్ణా బేసిన్‌కు కొనసాగుతున్న వరద**

**సుంకేసులకు 70 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, తెలంగాణవాణి

కృష్ణా బేసిన్‌కు వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో శ్రీశైలం జలాశయానికి ఒక లక్ష 52వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుత జలాశయంలో 880అడుగుల మేర నీరు నిల్వ ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అనంతరం 65 వేల 742 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జున సాగర్ వైపుకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయానికి జూరాల జల విద్యుత్ ద్వారా 32 వేల క్యూసెక్కులు, జూరాల 8 గేట్లు ఎత్తడం ద్వారా 52 వేల క్యూసెక్కుల చొప్పున శ్రీశైలం వైపుకు నీటిని వదులుతున్నారు. తుంగభద్ర నుంచి సుంకేసుల బ్యారేజ్‌కి 70 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా 16 గేట్లను ఒక మీటరు మేర ఎత్తి శ్రీశైలం ప్రాజెక్టు వైపుకు 66 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

**అలమట్టికి కొనసాగుతున్న వరద**

కర్ణాటకలోని అలమట్టి ప్రాజెక్టుకు వరద కొనసాగుతుంది. అలమట్టికి 37 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. దీంతో దిగువ నారాయణ పూర్ ప్రాజెక్టుకు 30 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణ పూర్ ప్రాజెక్టు 11 గేట్లను ఎత్తి 44 వేల క్యూసెక్కులను దిగువ జూరాల వైపుకు వదులుతున్నారు. దీంతో కృష్ణా బేసిన్‌కు ఎగువ కర్ణాటక, మహారాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలకు తోడు తెలుగు రాష్ట్రాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా బేసిన్‌కు వరద ప్రవాహం కొనసాగుతుంది. కర్ణాటకలోకి తుంగభద్రా నదికి వరద కొనసాగుతుండడంతో తెలంగాణలోని సుంకేసుల బ్యారేజికి నిరంతరాయంగా వరద ప్రవాహం కొనసాగుతుంది. మరో వారం రోజుల పాటు వరద ఇదే మోతాదులో హెచ్చుతగ్గుల మధ్య కొనసాగే అవకాశాలు ఉన్నట్లు ఆయా ప్రాజెక్టుల అధికారులు అంచనా వేస్తున్నారు.

# బిసి రిజర్వేషన్లపై ఎందుకీ గలభా?

**EDITORIAL**

భారత సమాజంలో తరతరాలుగా విద్యకు, భూమికి దూరంచేసి వెనుకవేయబడ్డ వర్గానికి స్వతంత్ర భారతదేశంలో సుమారు 50 సంవత్సరాల తర్వాత రిజర్వేషన్లు కల్పించబడ్డ రోజు. సామాజిక న్యాయం కోసం 40 సంవత్సరాలు వెనకబడ్డ వర్గాల పోరాటానికి గుర్తింపు లభించిన రోజు. లోక్‌సభలో మాజీ ప్రధాని విపి సింగ్ ఇతర వెనకబడ్డవర్గాల కోసం ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ప్రకటన జారీ చేసిన రోజు. నేడు దేశవ్యాప్త బిసి రిజర్వేషన్ల ఉద్యమానికి నాంది పలికిన రోజు. బిసిల 42 శాతం రిజర్వేషన్ల అంశం ప్రస్తుతం హైదరాబాద్ ఇంద్రపార్క్ నుంచి ఢిల్లీలో జంతర్‌మంతర్‌కు చేరింది. తెలంగాణనే కాదు యావత్ భారతదేశం బిసిల 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయా, కావా? అనే ప్రశ్నతో వెయ్యి కండ్లతో ఎదురుచూస్తుంది.ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకు లేని పరిమితి బిసి రిజర్వేషన్లకు ఎందుకు? 2019 జనవరి నెలలో ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం, రెండు సభలలో ఆమోదించడం, (%ఘుంయిఖ్స్రవ ఎశ్రేష్ట ష్ర్రశీబంవం%) రాష్ట్రపతి సంతకం చేయడం, గజిట్‌లో ప్రచురించడం, అమలు కావడం చకచకా జరిగిపోయాయి. కానీ బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రం రెండు బిల్లులు పంపి ఆరు నెలలు గడుస్తున్నా నిర్ణయం తీసుకోవడంలో జాప్యం ఎందుకు? స్థానిక సంస్థలలో బిసిల 42% రిజర్వేషన్లు అమలు చేయాలని 2018 చట్టంలో సెక్షన్ 285ఎ కి సవరణ చేసి గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపిస్తే మళ్లీ ఆర్డినెన్స్ ఢిల్లీకి (రాష్ట్రపతి సలహా కోసం) చేరింది. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకు లేని అగ్నిపరీక్ష బిసిల 42% రిజర్వేషన్లకు ఎందుకు? అసలు ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకు లేని 50% పరిమితి నిబంధన బిసి రిజర్వేషన్లు ఎందుకు? ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను సుప్రీం కోర్టు సమర్థించింది, బిసి 42 శాతం రిజర్వేషన్లను సమర్థించదా? ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పు.జనహిత్ అభియాన్ వర్సెస్ ఇండియా కేసులో 2022 నవంబర్ 7న ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను సుప్రీం కోర్టు 3:2 మెజార్టీ ద్వారా సమర్థించింది. ముఖ్యంగా ఈ కేసులో సుప్రీం కోర్టు స్పష్టపరిచిన అంశాల్లో ఆర్టికల్ 15(4), 16(4) కింద రిజర్వేషన్లు అసాధారణ పరిస్థితులలో తప్ప 50% మించకూడదు అనే తీర్పు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు (ఎస్సి, ఎస్టి, ఒబిసిలు వంటివి) వర్తిస్తుంది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు కాదు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌ను విడిగా పరిగణిస్తారు. ఇడబ్ల్యుఎస్ కోటా (10%) ఇప్పటికే ఎస్సి, ఎస్టి లేదా ఒబిసి రిజర్వేషన్ల పరిధిలోకి రాని వారికి, ఎందుకంటే ఇది అదనంగా కనిపిస్తున్న రిజర్వేషన్లు. 103వ రాజ్యాంగ సవరణ ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కోసం ఆర్టికల్స్ 15(6), 16(6)లను రాజ్యాంగానికి చేర్చింది కాబట్టి ఆమోదిస్తున్నాం. ఇది రాజ్యాంగంలో భాగం కాబట్టి, సుప్రీంకోర్టు గతంలో న్యాయపరంగా రూపొందించిన 50% నియమాన్ని అధిగమిస్తుందని తీర్పు ఇచ్చింది.తమిళనాడు వెనుకబడిన తరగతులు, ఎస్సి, ఎస్టిల చట్టం, 1993ను ఆమోదించింది. ఇది 69% రిజర్వేషన్లను కల్పిస్తుంది. న్యాయ సమీక్షనుండి రక్షించడానికి రాజ్యాంగంలోని 9షెడ్యూల్‌లో ఈ చట్టం చేర్చబడింది. 2018లో మహారాష్ట్ర ఎస్ఇబిసి (సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులు) వర్గం కింద మరాఠాలకు 16% రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక చట్టాన్ని ఆమోదించింది. ఇది మొత్తం రిజర్వేషన్లను 70%కి పెంచింది. మే 2021లో సుప్రీంకోర్టు 50% పరిమితిని ఉల్లంఘించడానికి ఎటువంటి అసాధారణ పరిస్థితులు లేవని దానిని కొట్టివేసింది. రాజస్థాన్ గుజ్జర్లకు 5% రిజర్వేషన్లు, ఇతర ఒబిసిలకు 21% రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రయత్నించింది, దీనితో మొత్తం రిజర్వేషన్లు 70% కంటే ఎక్కువయ్యాయి. రాజస్థాన్ హైకోరు, సుప్రీం కోర్టు 50% పరిమితిని ఉల్లంఘించాయి.అసాధారణ పరిస్థితులను సమర్థించడానికి తగినంత డేటా లేదు అని ఈ చట్టాన్ని కొట్టివేసాయి. బీహార్ ప్రభుత్వం నవంబర్ 2023 లో బీహార్ కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను 75%కి పెంచుతూ చట్టాన్ని ఆమోదించింది. పాట్నా హైకోర్టు అసాధారణ పరిస్థితులు ఉంటే తప్ప రిజర్వేషన్ 50% మించకూడదనీ, కుల సర్వే డేటాలో అసాధారణ పరిస్థితులు నిరూపించబడలేవనీ, అదనపు రిజర్వేషన్లను సమర్థించడానికి తగినంత బలమైన సామాజిక, -ఆర్థిక సూచికలు దీనికి లేవు అని కొట్టివేసింది. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, కృష్ణమూర్తి కేసులులో ఇచ్చిన ట్రిబుల్ టెస్ట్ తీర్పును, వివిధ రాష్ట్రాల్లో బిసి రిజర్వేషన్లపై హైకోర్టులు, సుప్రీం కోర్టు తీర్పులను ఇతర రాష్ట్రాల అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు (బిసిలు) 42% రిజర్వేషన్లను అమలు చేయడానికి నవంబర్-, డిసెంబర్ 2024లో తెలంగాణ సామాజిక,- ఆర్థిక, కుల సర్వే (ఎస్ఇఇపిసి)ని నిర్వహించింది, ఇది 96.9% గృహాలను కవర్ చేసింది. జనాభాలో బిసిలు 56.33% ఉన్నారని తేల్చింది.సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా డేటాను విశ్లేషించడానికి, రిజర్వేషన్ సంస్కరణలను సిఫార్సు చేయడానికి బిసి కమిషన్ ఏర్పరచింది. మార్చి 2025లో, తెలంగాణ శాసనసభ విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో బిసి రిజర్వేషన్లను 42%కి పెంచడం (29% నుండి), పంచాయతీలు, మునిసిపాలిటీలు వంటి స్థానిక సంస్థలకు 42% కోటాను పెంచడం కోసం (18% ఎస్సి, 10% ఎస్టి కోటాలతోపాటు మొత్తం 70%కి తీసుకురావడం) రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది. పార్లమెంట్ అనుమతి కోసం ఢిల్లీకి పంపింది. జులై 2025లో తెలంగాణ మంత్రివర్గం తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285ఎని సవరించడానికి ఆర్డినెన్స్ జారీ చేయడానికి ఆమోదం తెలిపింది.గవర్నర్ ఈ ఆర్డినెన్స్‌ను 1 ఆగస్టు 2025న రాష్ట్రపతికి పంపారు. ప్రస్తుతం ఏం చేయాలి.బిసిల 42% రిజర్వేషన్లు అమలు కావాలంటే తప్పనిసరిగా రాజ్యాంగ సవరణ అవసరం. 50% పరిమితిని అధిగమించాలంటే అసాధారణ పరిస్థితుల్లో అధిగమించవచ్చు. 50 శాతం పరిమితి అనేది న్యాయపరమైన మినహాయింపే కాని రాజ్యాంగపరమైన మినహాయింపు కాదు. కాబట్టి 56.36% ఉన్న బిసిలకు తగినంత ప్రాతిధ్యం లేదని డెడికేట్ కమిషన్ ద్వారా రిపోర్టును సమర్పిస్తూ సమగ్ర సర్వే, శాస్త్రీయ డేటాను ముందు ఉంచే ప్రయత్నం చేయాలి.

### 24 గంటల్లో దొంగతనం

# కేసును ఛేదించిన పోలీసులు




**-దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్**

**13 తులాల బంగారం స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

రామకృష్ణాపూర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):

దొంగతనం జరిగిన 24గంటల్లోనే దొంగలను గుర్తించి, కటకటాల్లోకి పంపారు రామకృష్ణాపూర్ పోలీసులు. ఈ మేరకు ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ దొంగతనం వివరాలు వెల్లడించారు. రామకృష్ణాపూర్ గద్దెరాగడి పద్మావతి కాలనీలో నివాసముంటున్న మేకల రాజయ్య ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి 13 తులాల బంగారం దొంగలు ఎత్తుకెళ్లారని సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి ఆధారాలు సేకరించారు. ప్రత్యక్ష పర్యవేక్షణలో పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. పరిసర ప్రాంతంలోని సీసీ కెమెరాలు ను పరీక్షించగా అమ్మ గార్డెన్ ప్రాంతంలో అనుమాన స్థితిలో ఓ యువకుడు తిరగడంతో పోలీసులకు అనుమానం వచ్చి అతని వద్ద ఉన్న బ్యాగుని చూడగా చోరీ కి గురైన బంగారు ఆభరణాలు ఆ బ్యాగులో ఉండడంతో నిందితుడు జాడి సురేష్ (28) గా గుర్తించి పోలీస్ స్టేషన్లో విచారించగా నిందితుడు దొంగలించిన బంగారాన్ని అమ్మేందుకు తీసుకు వెళ్తున్న సమయంలో పట్టుపడ్డట్టు ఒప్పుకున్నాడు. చోరీ చేసిన 13 తులాల బంగారం ఆకారణాలను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్ కు తరలించారు. గత నేరచరిత్రలో అతనిపై ఐదు కేసులు నమోదయాన్ని ఏసీపీ పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ చోరీ కేసును 24 గంటల్లో చేదించిన నాలుగు పోలీస్ బృందాలను అభినందించి రివార్డులను అందజేశారు.ప్రతి ఇంటికి సిసి కెమెరా తప్పనిసరి గా అమర్చుకోవాలని నేరాల నియంత్రణలో నేరస్తులను గుర్తించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని ప్రజల భద్రతకు సిసి కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని బెల్లంపల్లి ఏసిపి ఈ సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత, హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్, సత్తయ్య, జంగు, రాము,రాజేశ్వర్ రావు, వెంకటేష్, రాకేష్, మహేష్, సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్, శ్రీనివాస్‌లను పాల్గొన్నారు.

# చలో వరంగల్ తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర

హనుమకొండ జిల్లా ఇన్ చార్జ్ అడ్వకేట్ అనుముల రమేష్

హనుమకొండ ఆగస్టు 10 (తెలంగాణ వాణి టౌన్)

ఛలో వరంగల్ ఉద్యమకారుల ఆత్మగౌరవ మహాపాదయాత్రను విజయవంత%శీ% చేయాలని హనుమకొండ నియోజకవర్గం కన్వీనర్ అడ్వకేట్ అనుముల రమేష్ ఒక ప్రకటన లో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిపెస్టో లో చేర్చి న హామీ ని మరిచిందని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఉద్యమకారులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటి వరకు కమిటీ ని కూడా వేయకుండా కాలయాపన చేస్తున్నారు. తక్షణమే కమిటీ వేయాలని డిమాండ్ చేసారు.ఎన్నికలకు వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ఉద్యమకారుల హామీలను



నెరవేరుస్తామనే అంశాన్ని మేనిఫెస్టోలో పొందుపరిచి, మరచిపోయిందన్నారు. మేనిపెస్టో లో చేర్చిన అంశాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వం పలు డిమాండ్లను హామీగా ఇచ్చి మరచిందన్నారు. ఉద్యమకారులను గుర్తించడానికి ఒక ప్రత్యేక కమిటీ వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఉచిత రైల్వే బస్సు సౌకర్యం తో పాటు పదివేల కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ ఏర్పాటు చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టేలా హామీలు ఇచ్చిన ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల ఉద్యమకారులలో,ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రేపు ఉదయం 11 గంటలకు వేయి స్తంభాలగుడి నుంచి అదాలత్ అమరవీరుల స్తూపం వరకు చేపట్టనున్న తెలంగాణఉద్యమకారుల ఆత్మగౌరవ మహాపాదయాత్రను విజయవంతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమ కారులు పెద్ద ఎత్తున తరలి రావాలని హనుమకొండ నియోజకవర్గ ఇన్ చార్జ్ అనుముల రమేష్ పిలుపు నిచ్చారు.

### ఎన్నికల కమిషన్ అక్రమాలపై హనుమకొండ

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రదర్శన

**వరంగల్ ఎంపీ కడియం కావ్య.**

హనుమకొండ ఆగస్టు 10 (తెలంగాణ వాణి టౌన్)

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు హనుమకొండ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ అక్రమాలపై ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ సిద్ధం చేసిన (పి పి టి)ని ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడతూ,బీహార్ ఓటర్ల జాబితా లో అవకతవకలు చోటు చేసుకున్నాయని మా నాయకుడు రాహుల్ గాంధీ గుర్తించి ఆధారాలతో సహా ప్రశ్నిస్తే కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమీషన్ ఇప్పటి వరకు స్పందించలేదన్నారు.ఒక్క నియోజకవర్గం లోనే లక్ష ఓట్లు పెరగటం, ఒకే ఇంటి నెంబర్ పై 200-300 ఓటర్ల నమోదు కావటాన్ని పరిశీలిస్తే అవన్నీ తప్పుడు ఓట్లని అర్థమవుతున్నని పేర్కొన్నారు.మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు మోడీ-అమిత్ షా ఈసీ ని ఉపయోగించుకుని అనేక అవకతవకలకు పాల్పడ్డారని తెలిపారు. గాంధీ కుటుంబం గురించి, వారి త్యాగాల గురించి ఏమాత్రం అవగాహన లేని వ్యక్తి మనకు ప్రధానిగా



ఉండటం మన దురదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ వి శ్రీనివాస్ రావు, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్, కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుసుమ వరుణ్ మరియు కాంగ్రెస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లి ఆలయ

## భూమి పూజా లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి ఆగస్టు 10తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం సజ్జన్ పల్లి గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లి ఆలయ భూమిపూజ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గ్రామస్థులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీసులతో ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా రైతులు సుఖసంతోషాలతో ఉండాలి అని కోరుకున్నారు. పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం అభివృద్ధి కోసం తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. తల్లి దీవెనలతో ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అని అన్నారు. అలాగే పెద్దమ్మ తల్లి ఆశీసులతో భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తాను అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో లింగంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ఫర్నిచర్ మంజూరు

ఎల్లారెడ్డి ఆగస్టు 10 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని గోపాల్ పేట్

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆఫీసు మరియు క్లాస్ రూములలో ఫర్నిచర్ లేక లెక్చరర్లు విద్యార్థులు ఇబ్బంది పడుతుండడం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కలెక్టర్ తో చర్చించి ఎనిమిది లక్షలు మంజూరు చేయించి ఐదు లక్షలతో ఈ ఫర్నిచర్ ను అందించడం జరిగింది మిగతా మూడు లక్షల తో త్వరలోనే కంప్యూటర్లు రానున్నాయి అందుకు కళాశాల లెక్చరర్లు విద్యార్థులు చాలా ఆనందంగా ఉన్నారు కృషి చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు

## కుల సంఘాలకు

## ఆదర్శంగా నిలుస్తున్న గాండ్ల సంఘం

నిజామాబాద్ ఆగస్టు 10: (తెలంగాణ వాణి ప్రతినిధి)

కుల సంఘాలకు గాండ్ల సంఘం ఆదర్శంగా నిలుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం సిర్నాపల్లి గడి గాండ్ల పట్టణ సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ పట్టణ గాండ్ల సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేవిదంగా ఐక్యమత్యంతో అంచలంచెలుగా ఎదుగుతుందని అభినందించారు. సంఘాల ద్వారా సామాజిక సమైక్యత పెంపొందుతుందని,గాండ్ల సంఘం తన సేవా కార్యక్రమాల ద్వారా మంచి మార్గదర్శిగా నిలవాలని ఆశిస్తున్నామన్నారు.గాండ్ల సంఘం అభివృద్ధికి మరియు నూతన కమిటీకి నా పూర్తి మద్దతు ఉంటుంది" అని పేర్కొన్నారు.అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని తన చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేపించారు..ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు నాగరాజు , బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి , కాంగ్రెస్ నాయకులు, నరాల రత్నాకర్ , రాంభూపాల్ , గాండ్ల సంఘం కార్యవర్గం ఉపాధ్యక్షులు ఆసోల్ల రాజేంద్ర,మరియు గోపి, సెక్రటరీ కాసర్ల మోహన్, జాయింట్ సెక్రెటరీ సాయన్న, క్యాషియర్ హనుమండ్లు, గాండ్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురయ్య తో మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

మొగుళ్ళపల్లి ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)

మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నీ బండారి కొమురయ్య అకాల మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. మొగుళ్ళ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి కొమురయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ఆదివారం కొమురయ్య పార్థివ దేహాకి పూలమాలవేసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సత్యనారాయణ రావు మాట్లాడుతూ కొము రయ్య కార్యకర్తగా అత్యంత ఆత్మీయుడుగా అహర్నిశలు కృషిచేసి భూపాలపల్లి కాంగ్రెస్ గెలుపుకు కారణమయ్యాడని ఆయన తెలిపారు. ఆయన సేవలు మరువలేనివని కొమురయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఆయన కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు కొమురయ్యకు అతనితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ విచారణ వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో మండల నాయకులు ఆకుతోట కుమారస్వామి జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ శివారెడ్డి మంగళపల్లి శీను తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు


# “పాలస్తీనా పసిపిల్లల మీద, ఇజ్రాయెలీ ఇనుప గద్దల స్వైర విహారం!

**“అమానుషమైన రీతిలో అరబ్బు ప్రజల మీద అమెరికా జరిపిస్తున్న క్రూరమైన నరసంహారం!”“అణుదాడిని మించిన అఘాయిత్యం!” “అణువణువున కొనసాగుతున్న పైశాచికత్వం!”“అరబ్బు నేల ఓ నిప్పుల గుండం! అక్కడ జీవకోటికి పొంచి ఉన్న ప్రాణగండం!”“మరు భూమిగా మారిన గాజా!”**

“విషపు బాంబర్ల వికృత దాడికి రేగుతున్న ఎడారి దుబ్బ!అక్కడ ఎక్కడ చూసినా, అడుగడుగున శవాల దిబ్బ!”

పశ్చిమ ఆసియా నేల మీద అమెరికా ధన్నుతో ఇజ్రాయల్ అమానుషమైన హత్యకాండను కొనసాగిస్తున్నది.జరుగుతున్న హింసాత్మక చర్యల తీవ్రతను,ఎడతెరిపి లేని దాని వికృత దాడుల పరంపరను పరిశీలించినప్పుడు,దానిని నేరపూరితమైన ఒక ఫాసిస్ట్ యుద్ధంగా, చెప్పవచ్చు.”యుద్ధం వినాశకరమైనది! ఉన్మాదులు తప్ప,మానవత్వం ఉన్న ఏ ఒక్కరు కూడా యుద్ధాన్ని ఆకాంక్షించరు!.”శాంతిని,అహింసను కాకుండా, హింసను, హత్యాకాండలను ముమ్మాటికి ఆహ్వానించరు!.తమ స్వార్థ ప్రయోజనాల కోసం మానవాలి మీద అమానుషమైన ఫాసిస్ట్ హత్యా కాండలను జరిపే దురాక్రమణ దారుల నుండి, తమను తాము రక్షించుకోవడం కోసం జరిపే ప్రతిఘటన చర్యలను






తప్ప,ఇతరుల పై జరిపే ఏ అక్రమ యుద్ధాన్ని కూడా మనిషైన వాడు ఎప్పటికీ ఆమోదించడు.అయితే యుద్ధాన్ని వ్యతిరేకించినంత మాత్రాన, ప్రతి మనిషిని శాంతి కాముకునిగా పరిగణించలేం!.మానవులు వర్గాలుగా విడిపోయిన సమాజంలో గంపగుత్తగా వర్గరహితమైన శుద్ధ యుద్ధాలు, సూత్రరహిత శాంతులు, సందులు అంటూ ఉండవు.మానవులు దనికులు-పేదలుగా చీలిపోయిన వర్గ సమాజం తీరులోనే, యుద్ధాలు కూడా ధర్మ,అధర్మ యుద్ధాలుగా చీలిపోయినవి. ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలను నిర్వచించి, అధర్మ యుద్ధానికి వ్యతిరేకంగా ధర్మ యుద్ధం వైపు నిలువని వాళ్ళు సంపూర్ణ మానవతా వాదులుగా పరిగణించబడరు.ఆ క్రమంలోనే దురాక్రమణ దారులే వతన్ దారులై అమెరికా సామ్రాజ్యవాదుల ధన్నుతో ఇజ్రాయేలి పాలకుడు బెంజమిన్ నేతన్యాహు నేడు భూమి పుత్రీపుత్రులైన పాలస్తినా ప్రజల మీద క్రూరమైన హత్యకాండను కొనసాగిస్తున్నడు.బాంబులతో పాలస్తినా ను విధ్వంసం చేయడమే కాక,అక్కడి ప్రజల ఆహారం, నీటివనరులు,నివాసాలను నిలువునా ధ్వంసం చేసి, గాలిని కూడా విషతుల్యం చేసి! వీళ్లైతే,స్వయంప్రకాశకుడైన సూర్యుడి వెలుతురును కూడా అందకుండా అడ్డుకునే వారే!పాలస్తినా ప్రజలకు సూర్యుని కిరణాలను కూడా అనుభవించే హక్కు మీకు లేదని అమెరికా, ఇజ్రాయల్ పాలకులు తిరస్కరించేవారే!,కానీ సూర్యుని ప్రతాపం ముందు పిపీలికమైన వీళ్ళు,సూర్యమండల ప్రకాశాన్ని విదిలేక వదిలిపెట్టి,వారి కాళ్ళక్రింది నేలను కొల్లగొట్టడానికి! వారి మాతృభూమి నుండి వారిని తరిమి వేయడానికి గాజా పౌరులకు ఆహారం,నీరు,మందులు తదితర నిత్యావసరాలు అందకుండా క్రౌర్యాన్ని ప్రదర్శిస్తున్నరు.స్వచ్ఛంద సేవా సంస్థల ముసుగులో తమ నల్లదండు ముఠాలను ప్రయోగించి అన్నదాతల అవతారమెత్తి విషపూరితమైన ఆహార పదార్థాలను ఒకే దగ్గర కుప్పబోసి,ఆకలితో అలమటిస్తూ ఆశగా ఒకే దగ్గరికి చేరి ఎదురుచూస్తున్న సమూహాలను చుట్టుముట్టి కాల్పులు జరిపి చంపుతున్నరు.”బ్రిటిష్ సామ్రాజ్య వాదుల కుటిల పన్నాగమే,పాలస్తినా హత్యాకాండకు అసలు మూలం!” యావత్ ప్రపంచాన్ని దురాక్రమణ చేసి విదిలేక వదిలిపోయిన బ్రిటన్ ముష్కర మూకలు ప్రపంచాన్ని కబ్జాపెట్టి వదిలిపోతూ పశ్చిమ ఆసియాకు ఇజ్రాయెల్ ను, ఇండియాకు పాకిస్థాన్ ను ప్రతిష్టించి ఆరని అగ్నిగుండం బ్రతుకు దినదిన గండంగా మార్చివేశారు దాని దుర్మార్గమైన వారసత్వాన్ని నేడు అమెరికా కొనసాగిస్తున్నది.“గాజా ప్రజల మీద అమెరికా,ఇజ్రాయల్ లు తమ క్రూరమైన హత్యాకాండను యదేచ్ఛగా కొనసాగిస్తున్నవి!”.

“ఐక్యరాజ్యసమితి మూగ దయ్యం లాగే నోరు మూసింది!”.

“భద్రతామండలి నిర్రనీల్గి చేష్టలుడిగి, గుడ్లప్పగించి చూస్తున్నది!”.భూస్వామ్య విధానాన్ని వద్దనుకుని పెట్టుబడిదారీ విధానం ప్రగతి శీలమైనదిగా భావించి గద్దెనెక్కించిన మానవాలి పాలిట పెట్టుబడిదారి విధానం యుద్ధాలను సృష్టించి తనకు ఉనికినిచ్చిన మానవాలి ఉనికిని రూపుమాపే మృత్యుదేవతగా ప్రపంచం మీద ప్రళయతాండవం సృష్టిస్తున్నదని అనేకమంది బుద్ధిజీవులు తమ నిశ్చితమైన అభిప్రాయంగా సాక్ష్యాలతో సహా ఉటంకిస్తున్నరు.పారిశ్రామిక విప్లవం చరిత్రలో ఎంతటి ఘనత వహించిందో? ఎంతటి అద్భుతాలను సృష్టించిందో? ఆ ఘనతను పెట్టుబడిదారులు భ్రష్టు పట్టించారు.అభివృద్ధి పరిచిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన్ని లోకకళ్యాణం కోసం గాక మానవాలి వినాశనానికి సమాజాభివృద్ధికోసం కాక సర్వనాశనానికి ఉపయోగిస్తున్న తీరు దాని దుష్టరీతిని ఆ వర్గ అభివృద్ధినిరోధక స్వభావాన్ని తెలియజేస్తున్నది.సమాజ అవసరాల కోసం కాక లాభాలే లక్ష్యంగా అరాచకంగా ఉత్పత్తులను తీసి వాటిని పోటీలేని అమ్మకం కోసం అవసరమైన మార్కెట్లను గుప్పిట్లో పెట్టుకోవడం కోసం గుత్తా పట్టుకుని యుద్ధాలను సృష్టిస్తున్నరు.పెట్టుబడిదారి విధానపు అత్యున్నత దశే, సామ్రాజ్యవాదం! సామ్రాజ్యవాదం అంటేనే యుద్ధం!అదే దాని అంతిమ దశ సామ్రాజ్య వాదానికి మూలమాత అయిన పెట్టుబడిదారి విధానం.అది మానవాలి పుర్రెలో నుండి తప్ప ఏ పాత్ర నుండి అమృతాన్ని సేవించని క్రూరమైన మృత్యు దేవతగా లెనిన్ అభివర్ణించిన విషయాన్ని అనేక మంది విశ్లేషకులు చెప్పుతుంటరు,అధి నేడు అక్షర సత్యంగా సాక్షాత్కరిస్తున్నది. “పాలస్తినా నిరాయుధ ప్రజల మీద బాంబులు కుమ్మరించి, క్రూరమైన హత్యాకాండకు పాల్పడుతూ,అక్కడి ప్రజా సమూహాల్లో తీవ్రవాదులు దాగి ఉన్నరని అమెరికా, ఇజ్రాయల్ లు బుకాయిస్తున్నవి!”.తాత్కాలికంగా పై చేయిని సాధించే అబద్ధంనిజం అడుగు కదిలించే వరకే అది ప్రపంచాన్ని చుట్టివస్తే రావచ్చు.కానీ అది ఎంతటి బలహీన మైనదంటే,అబద్ధాల పునాదుల మీద నిర్మించిన అద్దాల మేడలు ప్రకృతి ప్రభవించి ఒకానొక గడియన గట్టిగ గాలివీస్తే అవి బళుళ్ళన బద్దలై పోతుంటవి.“నిజం నిప్పు లాంటిది!అది వేగంగా వ్యాప్తి చెందక పోవచ్చు,కానీ అది ఎప్పటికైనా చరిత్రలో విజేతనే నిజాన్ని,ప్రకృతిని ఏ వ్యక్తి అయినా,ఏ శక్తి అయినా ఓడించలేవు”.కాబట్టి,ఎప్పుడైనా మానవాలి ధర్మం వైపు,సత్యం వైపు మాత్రమే నిలబడాలి.ప్రకృతి నియమాలకు అనుగుణంగానే జీవించడం నేర్చుకోవాలి.కానీ మిడిసిపాటుతో,సామ్రాజ్య వాదులు క్రూరమైన యుద్ధాలతో,

నేర సామ్రాజ్యాలను నిర్మిస్తున్నరు! వాటిని రోజురోజుకు మరింత విస్తరిస్తున్నరు!.పచ్చి అబద్ధాలతో రీతి రివాజు లేని నీతి నియమాలు లేని క్రూరమైన యుద్ధాలను సృష్టిస్తున్నరు!

తమ అవివేకపు బ్రతుకులను కొనసాగిస్తున్నరు!ప్రజల జీవించే హక్కును కాలరాస్తున్నరు.వారి ఖాజానాను నింపుకోవడం కోసం దేశ,దేశాల్లోని తమ తొత్తులతో కలిసి ఆయా దేశాల ప్రజల రక్తమాంసాలను పీక్కుతింటున్నరు.కత్తులు కటార్లతో భయపెట్టి బ్రతికే గజదొంగల రీతిలో తమకు ఎదురే లేదని విర్రవీగుతూ ఇరాన్ మీద వేలు బెడితే తిరిగి ఇరాన్ దంచి కొడితే, అమెరికా ఇజ్రాయల్ లు అక్కడి నుండి తోక ముడిచినవి.“ఇరాన్ దెబ్బకు ఇజ్రాయల్ ఉక్కు(రక్షణ) కవచం పక్కున పగిలిపోయింది!” “పాశ్చాత్య మీడియా ఊదరగొడుతున్నట్లు,ఇజ్రాయల్ శాస్త్ర,సాంకేతిక పరిజ్ఞానం చింపుల పరదానే తప్ప శత్రు దుర్భేద్యం కాదు!”“పెద్దన్నగా ఫోజు గొడుతూ, యావత్ ప్రపంచం మీద అమెరికా ఉగ్రదాడులకు,దురాక్రమణలకు,ఏక పక్ష గుండాయిజానికి పాల్పడుతున్నది!”భారత్ లో పెట్టుబడులు పెట్టే కంపెనీలను అడ్డుకుంటున్నది! భారతీయుల ఉద్యోగాలను పీకి గెంటి వేస్తున్నది! భారత్ మీద వాణిజ్య సుంకాలను పెంచి వేదిస్తున్నది! భారత్ ను శత్రువుగా పరిగణించే వాళ్లకు సహాయ,సహకారాలను అందిస్తున్నది. భారత్ కు అమెరికా అపూర్వమైన స్నేహితుడని సిగ్గిడిసి వాదిస్తున్న వాళ్ళు,భారత్ ప్రయోజనాలకు ఉపయోగపడే అపూర్వ మిత్రులు రష్యా,ఇరాన్ లే తప్ప అమెరికా, ఇజ్రాయల్ లు కాదు అని గుర్తించాలి!.వాస్తవానికి మన దేశ ప్రజల రక్తాన్ని నేలపాలు చేస్తున్న ఉగ్రవాదులను కని పెంచి పెద్దజేస్తున్న ఉగ్రవాద ఫ్యాక్టరీకి జవ,జీవాలను అందిస్తున్న అక్షయపాత్రలు,ఊట చెలిమలు,అవే గరిమనాభులు.కానీ అమెరికా ఇజ్రాయల్ లు తాము తీవ్రవాదాన్ని అణిచివేయడానికి పుట్టిన పత్తిత్తులమని పలుకుతున్నవి.వాస్తవంలో తీవ్రవాది ఎవరు అంటే,?

“అమెరికాను మించిన టెర్రరిస్ట్ లు,

**దురాక్రమణ దారులు భూమి మీద ఎవరున్నరు?”**

2021 నాటికి ప్రపంచ వ్యాపితంగా 80 దేశాల్లో అమెరికాకు 750 సైనిక స్థావరాలున్నాయి.జపాన్ లో 120,జర్మనీలో 119,దక్షిణ కొరియాలో 73 సైనిక స్థావరాలున్నవి.ఖతార్,జోర్డాన్,యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, సిరియా,ఇరాక్,సౌదీ అరేబియా, కువైట్,బహ్రెయిన్, ఈజిప్ట్,ఇజ్రాయల్ లల్లో ఇందులో 8 శాశ్వత స్థావరాలున్నవి.మొత్తం పశ్చిమాసియాలో 50 వేల మంది సైనికులున్నారు.లెబనాన్ సంక్షోభ సమయంలో 1958 జూలైలో అమెరికా తమ సైన్యాలను పంపి మొట్టమొదటి సైనిక స్థావరాన్ని ఏర్పరుచుకున్నది.మొదలు నెత్తుటి రుచి మరిగిన తోడేలులా తన సైనిక స్థావరాలను విస్తరిస్తూ,ఖనిజ నిల్వలు కలిగిన ప్రాంతాలను ఖబ్జాలోకి తీసుకునే కార్యక్రమాన్ని ఉధృతం చేసింది.తన అడుగులకు మడుగులొత్త గల చెంచాలను వెదికి,ఆయా దేశాల గద్దెల మీద దిష్టిబొమ్మల్లా ప్రతిష్టించడం అసమ్మతిని అణిచివేయడానికి తమ బలగాలను ప్రయోగించడం అమెరికాకు నిత్యకృత్యమైంది.

తోడేలు-వేటకుక్కలు దోస్తి గట్టిన జిత్తుల మారి గుంట నక్కలు!,

అమెరికా ఇజ్రాయల్ లు రక్త పిశాచులైన తోడు దొంగలు!

“మొంటెడు రొయ్యలు మింగిన దొంగ పిల్లి అమెరికా, ప్రపంచానికి శాంతి పలుకులు పలుకుతున్నది!”ప్రపంచానికి శాంతి గురించి ప్రజాస్వామ్యం గురించి ఒక వైపు సుద్ధులు చెప్పుతూ,ప్రపంచం మీద భీభత్సకాండను అమలు చేస్తున్న అమెరికా దుర్మార్గం భస్మీ పఠలం కావాలంటే,అమెరికా మీద అణు బాంబులే వేయ వలసిన అవసరం లేదు!ప్రపంచ వ్యాపితంగా, అమెరికా ఉత్పత్తులను ఎవ్వరూ కొనకుంటే చాలు!అమెరికా వాళ్లకు పనిచేయడానికి,ఎవ్వరూ వెళ్లకుంటే చాలు! అమెరికోన్ని తమ దేశాల్లోకి రానీయకుంటే చాలు!అమెరికోనికి తమ దేశ ముడిసరుకులను ఇవ్వకుంటే చాలు! అప్పుడు ప్రజల దెబ్బకు ట్రంపైనా, ఆయన తాతైనా,దేశ,దేశాల ప్రజల కాళ్ళ బేరానికి రావలసిందే.!తమకు ఈ భూమి మీద ఎదురే లేదని విర్రవీగే సామ్రాజ్య వాదులు విశాల ప్రజారాశుల ఐక్యత ముందు అత్యంత బలహీనులు ప్రజలతో ధర్మబద్ధంగా ముఖాముఖి పోరాడలేని పిరికి పందలు.

“రంగులు, రూపాలు, సైజులు, ప్రాంతాలు వేరువేరై ఉండవచ్చు కానీ సామ్రాజ్య వాదులంతా ఒక్కటే!” అమెరికా, రష్యా, బ్రిటన్,చైనా,ఫ్రాన్స్, జర్మనీ దేశం ఏదైనా కావచ్చు గాక!సామ్రాజ్యవాద పాలకుడు ఎవడైనా కావచ్చు గాక! ట్రంప్,పుటిన్, జిన్పింగ్,ఫ్రెడరిక్ మెర్జ్, ఇమ్మానుయేల్ మాక్రాన్,

కెయిర్ స్టార్మర్ తదితరులు వ్యక్తులు ఎవరైనా కావచ్చు గాక! సామ్రాజ్య వాదులంతా ఒక్కటే!వారి స్వభావం ఒక్కటే సామ్రాజ్య వాదులు ఉన్నంత కాలం దురాక్రమణ యుద్ధాలు ఉంటవి! మానవాలిపై అమానుష హత్యాకాండలు ఉంటవి!ప్రజలకు శాంతి కావాలంటే,అమానుషమైన హత్యాకాండలు జరుగకుండా ఉండాలంటే, భూమండలం మీద యుద్ధాలు ఉండవద్దు! యుద్ధాలు చేసి తమ పబ్బాలు గడుపుకునే యుద్ధోన్మాదులు ఈ నేల మీద ఉనికిలో ఉండడం అవాంచనీయమైనది!మానవాళి ఉనికికి అనర్ధదాయకమైనది!!.



-ఎస్సార్ యాదవ్
(సీనియర్ జర్నలిస్ట్, సామాజిక, రాజకీయ విశ్లేషకులు)

## ఏకగ్రీవం గా నూతన కమిటీ ఎన్నిక



లక్షెట్టిపేట్ ఆగస్టు10(తెలంగాణ వాణి)

లక్షెట్టిపేట. పట్టణంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు. చీకటి తిరుపతి వైస్ ప్రెసిడెంట్. శిరవేణి శంకర్. భూత గడ్డ చంద్రయ్య జనరల్ సెక్రెటరీ. కంకణాల రాజు. గడ్డం కొమరయ్య క్యాషర్. తొండబోయిన దేవేంద్రుడు విజయ్ ఆర్గనైజ్ సెక్రెటరీ. దండ బోయిన అర్జున్. కంకణాల రాజేశ్వర్. సలహాదారు చీకటి కొమురయ్య ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో. తండబోయిన. తిరుమలేష్. ఐతరవేణి. లచ్చన్న. పిట్టల రాకేష్. కంకణాల శ్రీనివాస్ ఇప్పల తిరుపతి. ఐతరవేణి టాపిక్. మల్లేష్ బరిగాల సాయి.కంకణాల మల్లికార్జున్. దండవేణి నరేష్ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## 13న ఇందిరమ్మ ఇళ్ల "మార్కింగ్ మహా మేళా"

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ ఆగస్టు 10 : (తెలంగాణ వాణి ప్రతినిధి)

ఈ నెల 13వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల "మార్కింగ్ మహా మేళా" నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఇందిరమ్మ ఇళ్ళ మార్కింగ్ చేపట్టడం జరుగుతుందని అన్నారు.ప్రొసీడింగ్స్ పూర్తి అయి మార్కింగ్ చేసుకోలేకపోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 13వ తేదీన మార్కింగ్ పూర్తి చేసి, ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17,301మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, వాటిలో ఇప్పటికే 9486 ఇండ్లు గ్రౌండింగ్ జరిగాయని కలెక్టర్ వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పొందిన లబ్ధిదారులు మార్కింగ్ మహా మేళాను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీన మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఓవర్ బ్రిడ్జి పై గుంతల పూడ్చివేత



మందమర్రి టౌన్ ఆగస్టు 10 (తెలంగాణ వాణి విలేకరి )

మందమర్రి పట్టణంలోని ఏడు కాలువల వాగు దగ్గర నూతనంగా నిర్మించబడ్డ ఓవర్ బ్రిడ్జి పైన గత కొద్ది కాలంగా వరుసగా వర్షాలు పడుతున్న కారణంగా ఏర్పడిన గుంతలను ఆదివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో సభ్యులు పూడ్చివేశారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్ లు మాట్లాడుతూ.బ్రిడ్జి పై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారిన గుంతలను ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరము కలిసి ఈరోజు తాత్కాలికంగా పూడ్చివేయడం జరిగిందని తెలిపారు.ఈ బ్రిడ్జి పైన రాత్రి సమయంలో సింగరేణి కార్మికులు మోటార్ సైకిల్ ల పైన తమ డ్యూటీ నిమిత్తం పూర్తి చేసుకుని వెళ్లి రావడం జరుగుతుందని ఒక్కొక్క సమయంలో ఆ గుంతలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని అన్నారు.దీనిపై ఉన్నత అధికారులు వెంటనే చొరవ తీసుకొని మరమ్మత్తులు జరిపించాలనికోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, ఎండి. జావిద్ పాషా, అబిద్, చరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చండి



హైదరాబాద్/ శేరిలింగంపల్లి ఆగస్టు 10
(తెలంగాణ వాణి విలేకరి)
టిడిఎస్ఎస్ అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో

దివ్యాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఆరోపించారు. పెన్షన్ పెంచుతారా లేదంటే రాజీనామా చేస్తారా...,? ముఖ్యమంత్రిని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు రూ. 6 వేలు, వృద్ధులకు వితంతువులకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడచిన ఆ హామీని నెరవేర్చకపోవడం పై ఆయన మండిపడ్డారు. శేరిలింగంపల్లి దివ్యాంగుల సమైక్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 50 కుటుంబాలు పింఛన్ పెంపు కోసం ఎదురుచూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రతిపక్ష నేతలు కూడా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ కుమారి రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు







మద్దూరు, తెలంగాణ వాణి

మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను రాఖీ పౌర్ణమి రోజు జల్దీ కార్యక్రమం మరియు మరుసటి రోజు జ్యోతి ఉత్సవాలను పురవీధుల గుండా ఆటో పాటలతో సందడి చేస్తూ నిర్వహిస్తారు. ఉత్సవాలలో భాగంగా భక్తులు చువ్వలతో గుచ్చుకోవడం, కట్టర్ షావా వంటి ఆచారాలను పాటిస్తూ ఊరేగింపుగా జ్యోతులు ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్తారూ. ఈ ఉత్సవాలలో చౌడేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కొంతం విటల్, పెద్దకోట్ల రతీష్, పెద్దకోట్ల కరెంటు బాలరాజు, పెద్ద కోట్ల బిచ్చన్న, పెద్దకోట్ల నరసింహులు,రుమాండ్ల మహాదేవ్, రుమాండ్ల నర్సింలు టైలర్, తొగుటవీర యువసేన శేఖర్, రమేష్, కృష్ణ, విజయ్ కుమార్, భరత్, సతీష్, ప్రవీణ్, మహిపాల్, నవీన్ కుమార్, బాలరాజ్, నరసింహులు, తదితర సభ్యులు, మరియు ఉమ్మడి జిల్లా తోట వీర క్షత్రియులు తదితరులు పాల్గొన్నారు



# భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా గొడుగులు అందజేసిన పల్లికొండ రాజేష్.



రామగుండం:ఆగస్ట్,10
(తెలంగాణ వాణి విలేకరి)

ఎండకు వానకు రక్షణగా ఉండాలని చిరు వ్యాపారుల అభివృద్ధికి దోహదపడుతున్న భరోసా స్వచ్ఛంద సంస్థ కు ధన్యవాదాలు-సీనియర్ జర్నలిస్ట్ కోళ్ల లక్ష్మణ్ రామగుండం పట్టణంలోని టెంపుల్ రోడ్డులో చిరు వ్యాపారం చేసుకుంటున్న మహిళల పరిస్థితిని పల్లికొండ రాజేష్ భరోసా స్వచ్ఛంద సంస్థ వారికి తెలియజేయగా భరోసా వారు స్పందించి కూరగాయలు, మక్క కంకులు అమ్ముకునని జీవనం సాగిస్తున్న మహిళలకు మోక్షానంద్ జన్మదినం సందర్భంగా దాతలు తల్లితండ్రులు తేజస్విని, రవీందర్ సహకారంతో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ జర్నలిస్టు కోళ్ళ లక్ష్మణ్ చేతుల మీదుగా గొడుగులు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ రోడ్డుమీద చిరు వ్యాపారం చేసుకొని జీవిస్తున్న మహిళల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నటువంటి మంచి సంకల్పంతో నాలుగు గొడుగులను చిరు మహిళా వ్యాపారులకు అందజేయడం చాలా హర్షనీయమని భరోసా స్వచ్ఛంద సంస్థ వారు నిస్సహాయులకు విశేషమైన సేవలు అందిస్తున్నారని రాబోయే రోజుల్లో భరోసా మరింత ముందుకు పోవాలని ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఇంత మంచి కార్యక్రమానికి పిలువగానే సహృదయంతో విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కోళ్ల లక్ష్మణ్, భరోసా ఫౌండేషన్ ఆర్గనైజర్ నసీమ , లయన్స్ క్లబ్ ఆఫ్ మగువా మెంబర్స్ వీణాసింగ్, శశికళ రేగొండ కాంతయ్య, యువ నాయకులు పల్లికొండ నరేష్ , పల్లికొండ సంతోష్, ఆసిఫ్, అనిల్, మనోజ్, సాయి వంశీ, సత్యనారాయణ చిరు వ్యాపారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి

# స్ఫూర్తిదాయకం

**- టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు దండోల్ల సామల్**

**- ఆ మహనీయుడి ఆశయాలను నేటితరం కొనసాగించాలి**

**- రాజ్యాంగ నిర్మాత కలలుగన్న సమ సమాజ స్థాపన దిశగా సిఎం రేవంత్ పాలన**



పాపన్నపేట్ : ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)

సమాజంలోని అట్టడుగు స్థాయి వారి సాధికారత కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి మనందరికీ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నారు. మెదక్ నియోజకవర్గం పాపన్నపేట మండల పరిధిలోని తన స్వగ్రామం నాగ్స న్ పల్లి లో గ్రామపంచాయతీ ఆఫీస్ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకొని మెదక్ రాష్ట్ర నాయకులు గ్రామస్థులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు మరియు కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అన్నారు. ప్రజలంతా మొదట విద్యావంతులైతేనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుందని నమ్మి ఆ దిశగా కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ దక్కేలా రాజ్యాంగ రూపకల్పన చేశారని తెలిపారు. ఆయన కల్పించిన హక్కుల తోనే నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కుల మత అసమానతలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని అంబేద్కర్ కలలుగన్నారని నేడు ఆ కలలను నిజం చేసే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నా రన్నారు. ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఏర్పుల ప్రభుదాస్ మల్లేష్ రాజేష్ , మల్లయ్య రాజయ్య ప్రభాకర్ వెంకటేష్, భుజంగం దుర్గయ్య గోపాల్ చిన్న అనిల్ రాజు కృష్ణ అనిల్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామస్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న

**రమావత్ రమేష్ నాయక్**



దేవరకొండ ఆగస్టు 10( తెలంగాణ వాణి ప్రతినిధి )

చందంపేట మండలం రేకుల గడ్డ గ్రామానికి చెందిన బొమ్ము మంగమ్మ రాఖీ పండగ సందర్భంగా తన పుట్టింటికి వెళ్లే సందర్భంలో అంగడిపేట లో తన పర్సును పోగొట్టుకోవడం జరిగింది. అదే సమయంలో అంగడిపేట లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ పరుసును చూసి తీసుకొని అందులో ఉన్న ఆధార్ కార్డు ద్వారా అడ్రస్ తెలుసుకొని రేకుల గడ్డ గ్రామానికి చెందినటువంటి వారికి సమాచారం ఇచ్చి ఈరోజు ఉదయం దేవరకొండ లోని తన నివాసం వద్ద బొమ్మ మంగమ్మ ను పిలిపించుకొని తన పరుసును అందులో ఉన్న డబ్బును అందించి తన మానవత్వం చాటుకున్నారు ఈ సందర్భంగా బొమ్మ మంగమ్మ తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ నేను పోయినా అనుకున్న డబ్బులు తిరిగి ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## రైతు బీమా దరఖాస్తు చేసుకోండి.

**అంతర్గాం మండల అగ్రికల్చర్ అధికారి కలువల సతీష్.**



రామగుండం:ఆగస్ట్, 10(తెలంగాణ వాణి విలేకరి)

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని రైతులు నూతనంగా రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కలువల సతీష్ మాట్లాడుతూ రైతు బీమా పథకం 2025 పట్టాదారు పాస్ పుస్తకం జూన్ 5. 2025 లోపు పట్టాదారు పాస్ పుస్తకం పొందిన వారు రైతు బీమా 2025 పథకంలో చేరుటకు రైతు బీమా పథకం మీ సమీపం లోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఈ చివరి కాలపరిమితి 13-8- 2025 తేదీన మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సకాలంలో వినియోగించుకోవాలని దరఖాస్తు చేసుకోవడానికి రైతు నూతన పట్టాదారు పాసుబుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్సులు జతపరిచి రైతు బీమా ఫారం నింపి సమీపంలోని మండల విస్తరణ అధికారి కార్యాలయంలో అందజేయాలని మండల వ్యవసాయ అధికారి కాలువల సతీష్ తెలిపారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్



హైదరాబాద్/ శేరిలింగంపల్లి

ఆగస్టు 11 (తెలంగాణవాణి విలేకరి)

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపి నగర్ , బాపునగర్ ప్రాంతంలో శ్రావణ మాసం బోనాల పండుగ సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్మారబోయిన రవి యాదవ్ స్థానిక సోదర సోదరీమణులతో కలిసి శ్రీ పోచమ్మ తల్లి. దర్శనం చేసుకోవడం జరిగిందిఈ సందర్భంగా రవియాదవ్ మాట్లాడుతూ, మా గ్రామ ప్రజలందరికీ పోచమ్మ తల్లి అనుగ్రహం తో ఆరోగ్యం, సంపద, సుఖశాంతులు కలిగించాలని కోరుకోవడం జరిగింది.మన సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలనిపోచమ్మ తల్లిని వేడుకుంటున్నాను" అని తమ భావాలను వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, బియ్య మలేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, కొండకల్ శ్రీనివాస్, నవీన్ గౌడ్, మున్నా, పవన్ కుమార్, దివ్య, సాయి నందన్ ముదిరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపిటిసి కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



జహీరాబాద్/టౌన్: ఆగస్టు 10(తెలంగాణ వాణి ప్రతినిధి)

సంగారెడ్డి జిల్లా బొల్లారం బెతెల్ చర్చి యందు మాజీ కౌన్సిలర్ మాజీ ఎంపీటీసీ బొల్లారం రత్నం అన్న జన్మదిన వేడుకలు జరిగాయి. జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గం నుండి వివిధ మండలాల గ్రామాల పార్టీలా నాయకులు వివిధ సంఘాల పెద్ద ఎత్తున బొల్లారం వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రాంపురం ప్రకాష్, సిద్ధపురం యేసు రత్నం, జైపాల్, మోహన్, ఏసన్న, పిఎసిఎస్ చైర్మన్ మచ్చేందర్, ఆయుధాల సునీల్, ఈదుల్ పల్లి రమేష్ తదిదారులు పాల్గొన్నారు.



## ఘనంగా ఝరాసంగం మాజీ సర్పంచ్ జగదీశ్వర్ జన్మదిన వేడుకలు

**వేడుకల్లో సిడిసి మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్**

జహీరాబాద్/ఝరాసంగం: ఆగస్టు 10(తెలంగాణ వాణి ప్రతినిధి)

ఝరాసంగం గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ జన్మదిన వేడుకలు ఝరాసంగం మండల బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించి, శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి సి మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్,బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ విజేందర్ రెడ్డి ఎజాజ్ బాబా నాగన్న పటేల్,సంజీవ్, నర్సిములు మాజీ సొసైటీ చైర్మన్ బస్వరాజ్,విలాస్ బల్ రాజ్ సంగమేష్, గౌసోద్దీన్,సంజ్జు, గాలప్ప సామెల్, సద్దాం రాహుప్,తదితరులు పాల్గొన్నారు.

## మతంతో సంబంధం లేకుండా దళితులకు ఎస్సీలుగా గుర్తించాలి

**- ఆగస్టు 10న బ్లాక్ డే పాటించిన డిఎస్ఎం**




జహీరాబాద్/టౌన్: ఆగస్టు10 (తెలంగాణ వాణి ప్రతినిధి)

దళిత క్రైస్తవుల మత స్వేచ్ఛను హరించిన ఆగస్టు 10వ తేదీని బ్లాక్ డే పాటిస్తున్నట్లు దళిత సాలిడారిటీ మూవ్ మెంట్ (డిఎస్ఎం) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు హేమానంద్ అన్నారు. పంతొమ్మిది వందల యాభై ఆగస్టు పదవ తారీఖున తీసుకు వచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా దళిత క్రైస్తవుల హక్కులు కాలరాయబడ్డవని, దళితులు మతం మారితే ఎస్సీ రిజర్వేషన్ వర్తించదని చెపుతున్న ఆ రాష్ట్రపతి ఉత్తర్వు అగ్రవర్ణాల కుట్ర అని మండిపడ్డారు. అప్పటి రాష్ట్రపతి ఉత్తర్వులు దళితుల హక్కులను కాలరాసిందని వెంటనే ఆ ఉత్తర్వును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తమన్నారు. అనంతరం డిఎస్ఎం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలోఆదివారం నాడు నిరసన దినంగా పాటించారు. మతంతో సంబంధం లేకుండా దళితులకు ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయికోటి నర్సిములు, జిల్లా నాయకులు శ్రీకాంత్ జాన్, శివరాజ్, దేవన్న దాస్, ప్రసాద్,స్టీఫెన్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంను కాపాడుకొనే బాధ్యత మనదే

**విశ్రాంతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్**




కోరుట్ల

కోరుట్ల పట్టణంలోని సి.నా.రే కళా భవనంలో ఆదివారం రోజున వామపక్షాల,పులే అంబేద్కర్, మైనార్టీ,ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంకు హాజరైనా జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ భారతరాజ్యాంగం ప్రస్తుతం పరిస్థితి గురించి తెలియజేసినారు.దేశంలో 18 సంవత్సరం దాటిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వాధినియోగం చేసుకోవాలి అని ఓటు అమ్ముకోవద్దు అని రాజ్యాంగం పేదల పక్షన అమలుకు పూనుకుంటుంది అని సమా సమాజంకై దేశ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.మానవ వికాస్ వేదిక రాష్ట్ర కార్యదర్శి డి.హనుమంతరావు మాట్లాడుతూ మానవ హక్కులు ఈ దేశంలో భారత రాజ్యాంగం కల్పించింది అని మనం హక్కులను కాపాడుకుంటూ రాజ్యాంగ బాధ్యతగా ఉండాలని తెలిపినారు.మహిళా రక్షణ కల్పించినది అని రాజ్యాంగంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెన్న. విశ్వనాథ్, సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.తిరుపతి నాయక్,చింత భూమేశ్వర్, పి.నారాయణ, లక్ష్మి, భీమయ్య, పొన్నం రాజమల్లయ్య,పేట భాస్కర్, కుంచం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆసుపత్రిలో కంటి చికిత్సలు



జగిత్యాల: ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 13 మందికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు.అనంతరం ఉచిత కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, నాయకులు సత్తి రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి



– జగిత్యాల: ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)

– జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని నూతన హాస్పిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆక్సిజన్ ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట. మాజీ ఎంపీపీ ధర రమేష్ బాబు, కొంద్ర రాంచంద్ర రెడ్డి, బాలపెల్లి రవీందర్ రెడ్డి, అడ్వకేట్ జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగోళ్ల శ్రీనివాస్ రెడ్డి, పడిగేల రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కుస్తీ.... ఎవరికి లాభం?

కాళేశ్వరం, తెలంగాణ వాణి

ప్రధాన ప్రాజెక్టే అవినీతి అంటే.. మాత్రం ప్రభుత్వానికి ఇబ్బంది. వాస్తవానికి ఇదే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్‌కు కలిసి వస్తున్న అంశం. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం.. ఎవరికి మేలు చేస్తుంది? ఎవరికి మైనస్ అవుతుంది?. ఇదీ.. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న చర్చ. అవినీతిని ఎవరూ సహించరు. పైగా నిజంగానే ప్రజాధనం వృథా అయితే.. ఎవరు మాత్రం చర్యలు తీసుకోకుండా ఉండమని చెబుతారు? సో.. ఈ కోణంలో ఆలోచన చేస్తే.. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న ప్రకారం..చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, ఇక్కడే తటపటాయింపు చోటు చేసుకుంది. ఏ కార్యక్రమం చేపట్టినా.. కొంత నిధులు వృథా అవుతాయి. వాటికి కారణాలు కూడా ఉంటాయి. ప్రాజెక్టే అవినీతి అంటే.. మాత్రం ప్రభుత్వానికి ఇబ్బంది. వాస్తవానికి ఇదే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు కలిసి వస్తున్న అంశం. తమను ఉద్దేశ పూర్వకంగానే వేధిస్తున్నారని.. కేసీఆర్‌పై కక్షసాధింపు కోసమే ఇలా చేస్తున్నారన్న వాదన బలంగా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నా రు. నిజానికి తెలంగాణ సాధన తర్వాత.. కట్టిన అతిపెద్ద ఏకైక ప్రాజెక్టు కాళేశ్వరం. దీని నుంచి 2 లక్షల ఎకరాలకు పైగానే సాగు భూమికి నీరు అందుతుంది. అలానే 132 గ్రామాలకు తాగునీరు కూడా అందుతుంది. %జూశ్రీంశీ =ఘుం% - చంద్రబాబు వన్ వే యాక్షన్.. ఎమ్మెల్యేలు, మంత్రుల పనే లేదా? దీనిని ఎవరూ వ్యతిరేకించడం లేదు. ప్రభుత్వం కూడా.. దీనిపై ఆచితూచి వ్యవహరిస్తోంది. అసలు ప్రాజెక్టే తప్పని ప్రభుత్వం కూడా చెప్పడం లేదు. కానీ, అవినీతి జరిగిందని అంటున్నారు. ఈ అవినీతిని నిరూపించి.. కేసీఆర్ పై చర్యలు తీసుకునే విషయంలో అధికార పార్టీలోనే విబేదాలు పొడచూపుతుండడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. కాటగారికల్‌గా.. కేసీఆర్ తప్పులు ఎత్తి చూపించినా.. ఆయనపై చర్యలు తీసుకునే విషయంలో కేసీఆర్ ఉన్న ఇమేజ్.. ప్రజల్లో నెలకొన్న సెంటిమెంటు వంటివి అడ్డువస్తున్నాయన్నది కీలక నాయకులు చెబుతున్న మాట. ప్రభుత్వమే.. కనుక కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ రిపోర్టును అడ్డ పెట్టుకుని కేసీఆర్‌ను అరెస్టు చేయదలిస్తే... దీనిని ఆయన మాత్రం ఎందుకు తేలికగా తీసుకుంటారు?. సీరియస్‌గానే వ్యవహరిస్తారు. ఈ క్రమంలోనే బిగ్ ప్లాన్ దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నారు. ప్రజల మధ్య ఉండేందుకు ఆయన ప్రణాళికలు చేస్తున్నారు. తద్వారా తన అరెస్టే అనివార్యమైతే.. అది ఇంట్లో కాదు.. ప్రజల మధ్యే జరగాలన్నది ఆయన వ్యూహం. తద్వారా.. తెలంగాణ సాధకుడినే అరెస్టు చేశారన్న సెంటిమెంటును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ప్రయత్నిస్తున్నారు. సో.. ఈ నేపథ్యంలో కాళేశ్వరం కుస్తీ వ్యవహారం.. కాంగ్రెస్ కంటే కూడా.. బీఆర్‌ఎస్‌కు లాభించేలా చేసుకునే ప్రతిపాదన అయితే.. తెరమీదికి వస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.




## టాటా విద్యుత్ వాహనాలపై భారీ డిస్కౌంట్లు



ఈ ఏడాది జూన్‌లో కంపెనీ ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు గత ఏడాదితో పోలిస్తే 15 శాతం మేరకు తగ్గిన నేపథ్యంలో టాటా మోటార్స్ అమ్మకాలను పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్ వాహనాలపై భారీ డిస్కౌంట్లు ప్రకటించింది. హారియర్ ఈవీపై దాదాపు లక్ష రూపాయల డిసౌంట్లను ప్రకటించింది.అయితే ఈ పరిమిత ఆఫర్ కేవలం ఎంపిక చేసిన వేరియంట్లపైన కొన్ని నగరాల్లోనే అందుబాటులో ఉంటుంది.టాటా వాహన యజమానులకు లాయల్టీ ప్రయోజనాలు లభిస్తాయి.టాటా టియాగో లాంగ్‌రేంజ్ వేరియంట్‌పై రూ. 40 వేల వరకు డిస్కౌంట్ పొందవచ్చు. వినియోగదారులు తమ పాత కారును అమ్మే సమయంలో రూ.20 వేల క్యాష్ డిస్కౌంట్,రూ.20 వేలు ఎక్స్చేంజ్ బోనస్‌గా పొందవచ్చు. కంపెనీ టాటా పంచ్ ఈవీపైనా ఇదేతరహా డీల్‌ను అందిస్తోంది.అలాగే దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఈవీల్లో ఒకటైన టాటా నెక్సాస్‌పైనా రూ.30 వేల ఎక్స్చేంజ్ బోనస్‌ను అందిస్తోంది. అదనంగా లాయల్టీ ప్రయోజనాలు, 6 నెలల పాటు టాటాపవర్ చార్జింగ్ స్టేషన్లలో వెయ్యి యూనిట్ల ఉచిత చార్జింగ్‌ను అందిస్తోంది. టాటా కర్వ్ ఈవీపై కొనుగోలుదారులు రూ.50 వేల వరకు ఎక్స్చేంజి బోనస్‌తో పాటు లాయల్టీ రివార్డు పొందవచ్చు. అలాగే మొదటి వెయ్యి కొనుగోలుదారులకు టాటా పవర్ చార్జింగ్ స్టేషన్లలో ఆరు నెలల పాటు ఉచిత చార్జింగ్ సదుపాయాన్ని కల్పిస్తోంది.

## ఉరేసుకొని వివాహిత మృతి



పాలకవీడు:,తెలంగాణ వాణి

మండలంలోని రావి పహాడ్ గ్రామంలో ఉరి వేసుకుని వివాహిత మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కళాశ్రీ(20) భార్యాభర్తల మధ్య నెలకొన్న గొడవల కారణంగా ఇంట్లో ఉరి వేసుకున్నట్లు సమాచారం.. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.. డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతుంది.. తమ కూతురిని భర్త పవన్ అత్త బట్ట ఉమ మామ హనుమంతు ఆడపడుచ ప్రియా అందరూ కలిసి కొట్టి చంపారని అమ్మాయి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

# ఆ సిరీసే..
## కోహ్లీ, రోహిత్‌లకు చివరిది!



ముంబై: తెలంగాణ వాణి

రాబోయే వన్డే వరల్డ్ కప్‌లో స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఆడేది ప్రశ్నార్ధకంగా కనిపిస్తోంది. మరో రెండేళ్లలో జరిగే ఈ మెగా టోర్నీకి టీమిండియాను సన్నద్ధం చేసేందుకు బిసిసిఐ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా యంగ్‌స్టార్లకు అవకాశం ఇవ్వనున్నట్టు సమాచారం. ఈ క్రమంలో కోహ్లీ, రోహిత్‌లను తప్పించి కుర్రాళ్లకు ఆడించేందుకు బిసిసిఐ ప్లాన్ చేస్తోంది. అయితే, ఇప్పటికే వీరిద్దరూ టి20, టెస్టులకు గుడ్ బైచెప్పి.. కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. ఇప్పుడు బిసిసిఐ పెట్టేషరతులకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒప్పుకోకపోతే వన్డే ఫార్మాట్‌కూ వీడ్కోలు పలకాల్సి వస్తుందని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కాగా, ఈ ఏడాదిడి సెంబర్ నుంచి ప్రారంభమయ్యే.. విజయ్ హజారే ట్రోఫీలో వారిద్దరూ పాల్గొంటేనే ప్రపంచ కప్ జట్టులో పరిగణనలోకి తీసుకొనే ఛాన్స్ ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ టోర్నీలో ఆడకపోతే వీరికి అన్ని దారులు మూసుకుపోనట్టేనని త్వరలో జరిగే ఆస్ట్రేలియా సిరీసే చివరిది కావొచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana

# సినీ వినోదం

## టోన్డ్ అందాలతో గుబులు పుట్టించిన
# మలైకా

టోన్డ్ అందాలతో గుబులు పుట్టించిన మలైకా మలైకా అరోరా పరిచయం అవసరం లేదు. పవన్ కల్యాణ్ గబ్బర్ సింగ్ లో %-%కెవ్వు కేక%-% సాంగ్ తో అలరించిన ఈ బ్యూటీ ఐటమ్ భామగా బాలీవుడ్ లోను ఫేమస్. %దీఎ: ాఆఉఝుయఆ ఖశీత్ష్ఝుఎ ఎ 10ాబస్త్ర 2025 6:00్రావీ ాష్ఝుతీవ%: మలైకా అరోరా పరిచయం అవసరం లేదు. పవన్ కల్యాణ్ గబ్బర్ సింగ్ లో %-%కెవ్వు కేక%-% సాంగ్ తో అలరించిన ఈ బ్యూటీ ఐటమ్ భామగా బాలీవుడ్ లోను ఫేమస్. ముఖ్యంగా సల్మాన్ సోదరుడు ఆర్బాజ్ ఖాన్ నుంచి విడిపోయాక యువహీరో అర్జున్ కపూర్ తో ప్రేమాయణం సాగించిన మలైకా నిరంతరం వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం అర్జున్ నుంచి బ్రేకప్ అయిన మలైకా ఒంటరిగా ఉంది. ఇటీవల పూర్తిగా తన కెరీర్ పైనే ఫోకస్ చేసింది. కొద్దిరోజుల క్రితం కుమారుడు అర్హాన్ ఖాన్ తో కలిసి విదేశీ విహార యాత్ర నుంచి ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది మలైకా. ఈ యాత్రలోను మలైకా ఎక్కడా తగ్గలేదు. వరుసగా బికినీ ఫోటోలను షేర్ చేసి ఆశ్చర్యపరిచింది. మలైకా బీచ్ షికార్లు ఎల్లపుడూ చర్చగా మారుతున్నాయి. %ూశ్రీంశీ =ఝుఎ% - ఆలియా, దీపికా లిస్ట్ లోకి కియారా కూడా! తాజాగా ముంబైలో గౌరవ్ గుప్తా బ్రైడల్ కాంటూర్ కలెక్షన్ లాంచ్ ఈవెంట్‌లో మలైకా అరోరా గుబులు రేపే రూపంతో కవ్వించింది. ఏజ్ లెస్ బ్యూటీకి 50 వయసు అంటే నమ్మశక్యం కాదు. వైట్ హాఫ్ షోల్డర్ కటౌట్ గౌన్ లో మలైకా దివ్యమైన రూపం యువహృదయాలను కదిలించింది. ముఖ్యంగా మలైకా టోన్డ్ దేహశిరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేదిక ఏదైనా కచ్చితంగా మలైకా ఆ వేదికకు కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఇప్పుడు కూడా తన దివ్యమైన రూపంతో మతులు చెడగొట్టింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. %ూశ్రీంశీ =ఝుఎ% - ఓజిలో ఆ యాంగిల్ కూడా ఉందా? కెరీర్ మ్యాటర్ కి వస్తే..మలైకా అరోరా ఇటీవల బుల్లితెరపై రియాలిటీ షోల జడ్జిగా కొనసాగుతోంది. ముఖ్యంగా డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా బాగానే ఆర్జిస్తోంది. మరోవైపు ముంబైలో ఫ్యాషన్ ఈవెంట్లలోను మలైకా షో స్టాపర్ గా నిలుస్తోంది. సెలబ్రిటీ ఈవెంట్లు, ఫంక్షన్లలో మలైకా స్టన్నర్ గా నిలుస్తోంది.



## ఆలియా, దీపికా లిస్ట్ లోకి
# కియారా కూడా!

ఆలియా, దీపికా లిస్ట్ లోకి కియారా కూడా!

అమ్మతనం లైఫ్ మొత్తాన్ని మార్చేస్తుంది. అప్పటివరకు ఒకలా ఉంటే ఓ బిడ్డకు జన్మనిచ్చి తల్లిగా మారాక తమ జీవితం మొత్తం మారిపోతుంది. ప్రతీ విషయాన్ని చాలా క్షుణ్ణంగా ఆలోచించి, ఎంతో జాగ్రత్తలుగా నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు. సెలబ్రిటీలు కూడా అందుకు అతీతులు కాదు. ఈ విషయాన్ని ఇప్పటికే పలువురు స్టార్ హీరోయిన్లు బహిరంగంగా వెల్లడించిన విషయం తెలిసిందే. కూతురు పుట్టాక చాలా మార్పులొచ్చాయని ఆలియా భట్ చెప్తే, కూతురు పుట్టిందనే కారణంతో పర్సనల్ లైఫ్ కు మరింత టైమ్ కేటాయించాలని దీపికా పడుకొణె ఆలోచించి, తన కూతురు కోసం సినిమాల ఎంపిక విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ లిస్ట్ లోకి బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కూడా వచ్చింది. కియారా అద్వానీ- సిద్దార్థ్ మల్హోత్రా జులైలో ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మదర్‌హుడ్ ను ఎంజాయ్ చేస్తున్న కియారా కూతురు పుట్టాక తన జీవితమే మారిపోయినట్టు రీసెంట్ గా ఓ పోస్ట్ చేశారు. కూతురితో ఎంతో విలువైన సమయాన్ని గడుపుతున్న కియారా తన కూతురి గురించి చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.నేను నీ డైపర్లు మారుస్తున్నాను. నువ్వేమో నా ప్రపంచాన్నే మార్చేశావ్.. ఈ డీల్ చాలా బావుందంటూ ఓ కొటేషన్ ఉన్న ఫోటోని తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేయడమే కాకుండా హ్యాండ్స్ తో హార్ట్ సింబల్, కళ్లలో నీళ్లు తిరిగే ఎమోజీలను షేర్ చేశారు. షేర్షా సినిమా టైమ్ లో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో ఏర్పడిన పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారగా 2023లో వీరిద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు. పెళ్లైన రెండేళ్లకి రీసెంట్ గా వారికి ఓ పాప పుట్టింది.



# ఓజిలో ఆ యాంగిల్ కూడా ఉందా?



ముంబై బేస్డ్ మాఫియా డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. %దీఎ: ాతీఝుఝుఅఆ ాఝుఎంష్త్రఎఆ ాతీబఅస్త్రుఝుతీఝుజూబ ఎ 10ాబస్త్ర 2025 11:00్రావీ ాష్ఝుతీవ%: ఎంతో కసి మీదున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆకలిని హరి హర వీరమల్లు సినిమా తీర్చలేకపోయింది. రెండేళ్ల తర్వాత పవన్ ను స్క్రీన్ పై చూశామనే తృప్తిని తప్పించి, ఫ్యాన్స్ పవన్ ను చూడాలనుకుంటున్న విధంగా ఆ సినిమాలో చూపించలేకపోయారు. దీంతో పవన్ ఫ్యాన్స్ ఆశలన్నీ ఓజిపైనే ఉన్నాయి. ఓజిలో తాము కోరుకున్నవన్నీ దొరుకుతాయని పవర్ స్టార్ ఫ్యాన్స్ చాలా బలంగా నమ్ముతున్నారు. ఓజీపై భారీ అంచనాలు %ూశ్రీంశీ =ఝుఎ% - ఆలియా, దీపికా లిస్ట్ లోకి కియారా కూడా! సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓజిపై డే1 నుంచే భారీ అంచనాలున్నాయి. పవనే కాదు, ఆ సినిమాకు సంబంధించిన ఎవరు ఎక్కడ కనిపించినా సమయం, సందర్భంతో పన్లేకుండా పవన్ ఫ్యాన్స్ ఓజి పేరుని జపిస్తూనే వస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. ఫస్ట్ సాంగ్ కు మంచి రెస్పాన్స్ రీసెంట్ గా ఈ సినిమా నుంచి ఫైర్ స్టార్మ్ అంటూ సాగే ఫస్ట్ లిరికల్ ను మేకర్స్ రివీల్ చేయగా ఆ సాంగ్ కు ఫ్యాన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది. చాలా ఏళ్లుగా పవన్ ను ఫ్యాన్స్ ఎలాగైతే చూడాలని ఆశపడ్డారో, ఈ సినిమాలో సుజిత్ అలానే చూపించారని ఫస్ట్ సాంగ్ తోనే క్లారిటీ వచ్చేసింది. తమన్ కంపోజిషన్ లో వచ్చిన ఈ సాంగ్ లో పవన్ ఎంతో స్టైలిష్ గా కనిపించారు. సాంగ్ లో పవన్ లుక్స్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. %ూశ్రీంశీ =ఝుఎ% - వార్ 2 ప్రీరిలీజ్: హృతిక్ రోషన్‌కే మైండ్ బ్లాక్ త్వరలోనే ఓజి సెకండ్ సాంగ్ ముంబై బేస్డ్ మాఫియా డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. ఆల్రెడీ ఫస్ట్ సాంగ్ తో మంచి రెస్పాన్స్ ను అందుకున్న ఓజి చిత్ర యూనిట్, ఇప్పుడు ఓజి నుంచి సెకండ్ సాంగ్ ను రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఓజి నుంచి తర్వాత వచ్చే సాంగ్ రొమాంటిక్ మెలోడీ సాంగ్ అని, ఆ పాటను లెజెండరీ సింగర్ చిత్ర ఆలపించారని తెలుస్తోంది. త్వరలోనే మేకర్స్ ఆ సాంగ్ ను రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇప్పటివరకు ఓజిను కేవలం ముంబై బేస్డ్ మాఫియా డ్రామాగానే అనుకుంటున్న టైమ్ లో మెలోడీని రిలీజ్ చేసి ఓజిలోని మరో యాంగిల్ ను చూపించాలని మేకర్స్ భావిస్తున్నారట. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తోన్న ఈ సినిమాలో ఇమ్రాన్ హష్మీ నెగిటివ్ రోల్ లో కనిపించనున్నారు.

Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMANAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JARIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com